

# సూర్య

www.suryaa.com

ఏలూరు జిల్లా
పశ్చిమ గోదావరి జిల్లా

బుధవారం,27 ఆగస్టు 2025

8 పేజీలు


## రాష్ట్ర ప్రజలకు వినాయక చవితి
## శుభాకాంక్షలు తెలిపిన ప్రజా ప్రతినిధులు,జిల్లా కలెక్టర్






**ఏలూరు,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రజలకు పలువురు ప్రజా ప్రతినిధులు, జిల్లా కలెక్టర్ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.రాష్ట్ర సమాచార పౌర సంబంధాల గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, పార్లమెంటు సభ్యులు పుట్టా మహేష్ కుమార్,ఆర్టీసీ విజయవాడ జోనల్‌చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, జిల్లా కలెక్టర్ కె.వెట్రి సెల్వి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.ఆది దేవుడైన వినాయకుడు సర్వ విఘ్నాలను తొలగించి జిల్లా ప్రజలకు మంచి చేకూర్చాలని వారుఆకాంక్షించారు.ప్రజలంతా సుఖసంతోషాలతో ఉత్సవాలు నిర్వహించుకోవాలని, మట్టి గణపతిని పూజించాలని కోరారు.

## అర్థం చేసుకుంటూ చదవండి..బట్టి పడితే నష్టపోతారు

### ప్రణాళికతో చదివితే విజయం మీదే
### లండన్ డిప్యూటీ మేయర్ ఆరేటి

**నరసాపురం రూరల్,మేజర్‌న్యూస్:** విద్యార్థులు పుస్తక జ్ఞానంతో పాటు ఆచరణాత్మక జ్ఞానంతో విద్యను అభ్యసించినట్లయితే ఆశించిన ఫలితాలు సాధించవచ్చునని, బట్టి పడితే తీవ్రంగా నష్టపోతారని లండన్‌లోని కింగ్ సింగ్టన్,సేల్సియా నగర డిప్యూటీ

తరువాయి 2లో..




## మాజీ మంత్రి పేర్ని నానిపై కేసు నమోదు



**ఏలూరు,మేజర్‌న్యూస్:** వైఎస్ఆర్సిపి ముఖ్యనేత, మాజీ మంత్రి పేర్నినానిపై ఏలూరు మూడో పట్టణ పోలీస్ స్టేషన్లో మంగళవారం కేసు నమోదు అయింది. నాలుగు రోజుల క్రితం ఈనెల 22వ తేదీన

తరువాయి 2లో..







# భక్తిశ్రద్ధలతో ఆనందోత్సవాల మధ్య వినాయక చవితి

**– పోలీస్ శాఖ వారి అనుమతి తీసుకోవాలి**



**కైకలూరు, మేజర్ న్యూస్,** వినాయక చవితి పండుగను పురస్కరించుకుని కైకలూరు మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు భక్తి శ్రద్ధలతో ఆనందోత్సవాలు మధ్య నిర్వహించే వినాయక చవితి ఉత్సవాలు వలన ఎదుటి వారికి ఇబ్బందులు కలగ కూడదని ఆసౌకర్యం కలిగేలాగా శబ్ద కాలుష్యాలు వినాయక చవితి ఉత్సవ కమిటీ వారు చేయకుండగా ఆనందోత్సవాలభక్తి భావాలతో నిర్వహించు కోవాలని జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ కిషోర్ వినాయక ఉత్సవ కమిటీల వారు పోలీస్ వారి అనుమతి పొందాలి అని,పోలీస్ వారు పరిశీలన చేసిన అనంతరం పర్మిషన్ మంజూరు అవుతుందని, వినాయక మండపాలు వద్ద కమిటీ వారు నిర్వహించవలసిన విషయాలపై జిల్లా ఎస్పీ కొన్ని సూచనలు మరియు ఆదేశాలు ఇచ్చినారు. జిల్లా వ్యాప్తంగా సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉన్నది, సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ ను ఉల్లంఘించిన వారిపై సెక్షన్ 32 పోలీస్ ఆక్ట్ ప్రకారం లేదా 223 బి.ఎన్.ఎస్ సెక్షన్ ప్రకారం ఆరు నెలలు శిక్ష 1000 రూపాయలు ఫైన్ లేదా రెండు కూడా విధించబడతాయని తెలిపారు. వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించే కమిటీ సభ్యులు ముందుగా సంబంధిత పోలీసు అధికారుల అనుమతిని తీసుకోవాలని కోరారు. ఉత్సవ విగ్రహాలను రోడ్డుకు అంతరాయం లేకుండా ట్రాఫిక్కు ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేసుకోవాలన్నారు. మండపాల వద్ద ఎక్కువ శబ్ద కాలుష్యం చేసే స్పీకర్లను ఉపయోగిం చరాదని, స్పీకర్లను ఉదయం 6 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు మాత్రమే వినియోగించాలని, ఉత్సవ కమిటీ సభ్యులు ఉత్సవ మండపాల వద్ద భక్తుల క్యూ లైన్‌లను పాటించే విధముగా చూడవలసిన బాధ్యత ఉత్సవ కమిటీ వారిదేనని పేర్కొన్నారు.

## గ్యాస్ పైప్ లైన్ లీకేజీ ప్రాంతాన్ని పరిశీలించిన రాష్ట్ర మత్స్యకార అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు

**కాకినాడ,నరసాపురం,మేజర్‌న్యూస్ :** కాకినాడజిల్లా ముమ్మిడివరం నియోజవర్గం యానం పరిసర ప్రాంతాల్లోఐలాండ్ నెంబర్ .3. ఓఎన్జిసి గ్యాస్ పైపులై లీకై. విషవాయులు కాలవలో పొల్యూట్ అయ్యి మత్స్య సంపదకు తీవ్ర నష్టం జరిగింది. ఈ విషయం తెలియడంతో సోమవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మత్స్యకార అభివృద్ధి.కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు తీరప్రాంత గ్రామాలు పరిశీలించి మత్స్యకారులతో మాట్లాడి ప్రమాద వివరాలు అడిగి తెలుసుకున్నారు.మత్స్యకార గ్రామాల తీర ప్రాంతాల్లోదరి యాలతిప్ప,గాడి మొగ,సావిత్రి నగర్, భైరవపాలెం,పరిసర ప్రాంతాల్లో దాదాపుగా 30.40 కిలోమీటర్ల మేర తీర ప్రాంతం వెంబడి కాలువల్లో మత్స్య సంపద. చేప,రొయ్య,పీత,ఇంగిలాయి లాంటి మత్స్య సంపద కూడా చనిపోయినట్టు మత్స్యకారులు పెద్దిరాజు దృష్టికి తీసుకువచ్చారు. సాంప్రదాయమత్స్యకారులకు తీవ్రమైన నష్టం జరిగి రాబోయే కాలంలో మత్స్యసంపద ఇక ఉండదని మత్స్యకార గ్రామంలో ఉన్న మత్స్యకారులు భయభ్రాంతులకు గురై మానసిక ఒత్తిడికి గురవుతున్నాముఅని ఆ గ్రామం మత్స్యకారులు చైర్మన్ కొల్లు పెద్దిరాజుకి వివరించారు.మాకు ఏదైనా శాశ్వత పరిష్కారం చూపించాలని తగిన నష్టపరిహారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతో



మాట్లాడి ప్రభుత్వం ద్వారా తగిన నష్టపరిహారం ఇప్పించి మమ్మల్ని ఆదుకోవాలని.వారుకోరారు. ఈసమస్యను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, లోకేష్ దృష్టికి తీసుకు వెళతానని పెద్దిరాజు హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఇల్లింగి వెంకటరమణ,ఆ ప్రాంత నాయకులు కొల్లు వీరబాబు, కామాడి మాతరాజు, మల్లాడి నరసింహామూర్తి,సంగాడి కామేశ్వరరావు,మల్లాడి ఈశ్వర్,కోలా రమేష్,యాత రాజు,బలసాడి గంగాధర్,లంకే అంజి తదితరులు పాల్గొన్నారు.

# ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్‌లో రియాన్స్‌కు చోటు




Kolluru Laakshit Riyansh

**కొయ్యలగూడెం,రూరల్ మేజర్‌న్యూస్ :** కొయ్యలగూడెం గ్రామానికి చెందిన ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ కొల్లూరి లక్ష్మణ్ వారి యొక్క తనయుడు కొల్లూరు రియన్స్ జాతీయస్థాయిలో గుర్తింపు పొందాడు.

101 . కౌరవులు పేర్లను 48:10. సెకండ్లలో అతి తక్కువ సమయంలో అనర్గళంగా క్రమం తప్పకుండా వేగంతో చెప్పి జాతీయ స్థాయిలో రికార్డును సాధించాడు. గతంలో ఉన్న రికార్డులను ఛేదించి నూతన రికార్డును రియాన్స్ సొంతం చేసుకున్నాడు. ఈనెల 21న హర్యానాకు చెందిన ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్ సంస్థ అధికారికంగా ప్రకటనను విడుదల చేసి రియాన్స్ కు "సూపర్ హీరో "గా గుర్తింపును ఇచ్చింది. అదేవిధంగా ఏషియా బుక్ ఆఫ్ రికార్డ్‌లో కూడా ప్రతిభ కనబరచడంతో తల్లిదండ్రులు ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. విషయం గ్రామంలో తెలియడంతో ,బంధువులు, మిత్రులు, పలు రాజకీయ నాయకులు, తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు. తమ కుమారుడీకి చిన్న వయసులో జాతీయస్థాయిలో గుర్తింపు రావడంతో రియాన్సును భవిష్యత్తులో మరెన్నో రికార్డులు సాధించడానికి ప్రోత్సహిస్తామని తల్లిదండ్రులైన కొల్లూరు లక్ష్మణ్, సౌభాగ్య లక్ష్మి అన్నారు.

# యూరియాకు ప్రత్యమ్నాయంగా నానో వినియోగించాలి

**జిల్లా వ్యవసాయ అధికారి ఉషా కుమారి**



**ఆగిరిపల్లి,మేజర్ న్యూస్:** మండల పరిధి చిన్న ఆగిరిపల్లి గ్రామంలో మంగళవారం వ్యవసాయ శాఖ -ప్రధాన మంత్రి రాష్ట్రీయ కృషి వికాస యోజన జిల్లా వనరుల కేంద్రం (ఏలూరు) రైతులకు శిక్షణా కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి ఎం. ఉషా కుమారి పాల్గొన్నారు.ఈ ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి ఉషా కుమారి మాట్లాడుతూ రైతులకు వరిలో సమగ్ర పంట యాజమాన్యం పై శిక్షణ ఇస్తూ , నానో యూరియా, నానో డి ఏ పి, జీవన ఎరువుల వాడకం, ఉపయోగాలపై రైతులకు అవగాహన కల్పించారు. వరిలో అజోల్లా, నీలి,ఆకుపచ్చ,నాచు వంటి నత్రజనిని స్థిరీకరించే జీవన ఎరువులను ఫోస్ఫా బ్యాక్టీరియా వంటి బాస్వరాన్ని అందించే జీవన ఎరువులను వాడటం ద్వారా రసాయన ఎరువుల వాడకం తగ్గడమే కాక భూసారం పెరిగి,దిగుబడి పెరుగుతుందని తెలిపారు. మండల వ్యవసాయ అధికారి జె భవాని మాట్లాడుతూ నానో యూరియా, నానో డి ఏ పి లను పంట శాఖీయ దశలో పై పాటుగా 25-30 రోజులకు ఒకసారి, 45-50 రోజులకు ఒక సారి,పిచికారీ చేయడం ద్వారా పంటకు పోషకాలు బాగా అందుతాయని తెలిపారు. సాధారణ యూరియా వలన వినియోగ సామర్థ్యం 30-40 శాతం ఉంటే నానో ఎరువులకు 80 శాతం వరకు ఉంటుందని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ , వి ఏ ఏ లు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అర్థం చేసుకుంటూ చదవండి.. బట్టి పడితే నష్టపోతారు

మొదటిపేజి తరువాయి

మేయర్ ఆరేటి ఆర్యన్‌ఉదయ్‌అన్నారు.మంగళవారం మండలంలోని సీతా రామపురంలోని స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ విద్యార్థులను ఉద్దేశించి ఆరేటి మాట్లాడుతూ స్ఫూర్తిదాయకమైన సందేశాన్ని ఇచ్చారు. దీర్ఘకాలిక లక్ష్యాలతో ముందుకు వెళ్ళినట్లయితే విజయాన్ని అందిపుచ్చుకోవచ్చునని అన్నారు. సరైన ప్రతిభ లేకుండా విదేశాలకు వచ్చి స్థిర పడదామనే ఆలోచనలు మానుకోవాలన్నారు. పెద్దలను గౌరవించడం, తల్లిదండ్రులు గురువులులను పూజించా లన్నారు. ఎదుటివారి పట్ల సానుకూల దృక్పథాన్ని అలవర్చుకోవాలని సూచించారు. పౌరుషంగా మాట్లాడినట్లయితే వ్యతిరేక ఫలితాలు వస్తాయన్నారు. ప్రతిభ ఉంటే ఎక్కడైనా రాణించవచ్చునని అన్నారు. విద్యాభ్యాసంతో పాటు తగినంత నిద్ర వ్యాయామం పౌష్టికాహారాలను తీసుకోవడం కూడా తప్పనిసరి అని సూచించారు. ఈ సందర్భంగా తాను విదేశాలకు వెళ్లి అక్కడ స్థిరపడి, ఉపమేయర్ గా గెలుపొందినందుకు పడిన కష్టాన్ని వివరించారు. ఈ సందర్భంగా బీటెక్ విద్యార్థులు అడిగిన పలు సందేహాలను ఆరేటి ఉదయ్ నివృత్తి చేశారు. అనంతరం కళాశాల యాజమాన్యం తరపున ఆరేటిని ఘనంగా సత్కరించింది.ఈ కార్యక్రమంలో స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ కొండవీటి సత్యనారాయణ, కోశాధికారి కొండవీటి త్రినాధ వెంకటేశ్వర స్వామి, డైరెక్టర్ అడ్డాల శ్రీహరి, భీమవరం ప్రసాద్, సత్రశాల కీర్తి కుమార్, ఆడిటర్ రాంబాబు, ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ సురేష్ కుమార్, హెచ్ఓడి స్వామినాథన్, భీమవరం కేజీఆర్ఎల్ కళాశాల కోశాధికారి గన్నాబత్తుల శ్రీనివాస్, న్యాయవాది ఆరేటి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి పేర్ని నానిపై కేసు నమోదు

మొదటిపేజి తరువాయి

పెదవేగి మండలం కొండల రావు పాలెం ఘటనపై జిల్లా ఎస్పీ కార్యాలయం వద్ద ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ సమయంలో పోలీసులను కించపరుస్తూ మాట్లాడడంతో పాటు అటు మాజీ ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి వర్గాన్ని ఇటు దెందులూరు టీడీపీ ఎమ్మెల్యే చింతమనేని వర్గాన్ని విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా మాట్లాడారని పేర్ని నానిపై ఏలూరు మూడో పట్టణ పోలీస్ స్టేషన్లో సిఐ కోటేశ్వరరావు కేసు నమోదు చేశారు.

## సేవకు రూపం ఉంటే, ఆరూపం మధర్ తెరిస్సా



**పెనుమంట్ర, మేజర్ న్యూస్ :**సేవకు రూపం ఉంటే, ఆరూపం మధర్ తెరిస్సా అవుతుందని ప్రముఖ సమాజ సేవకులు డాక్టరేట్ కర్రిమురళీ శ్రీనివాస్ రెడ్డి అన్నారు.బుధవారం మార్టేరు కోడేరు రోడ్డు లోని నెగ్గిపూడి లో మదర్ థెరిస్సా హెల్పింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రముఖ సమాజ సేవకురాలు మదర్ థెరిస్సా జయంతి నిర్వహించారు.విశ్వమాత మదర్ థెరిస్సా విగ్రహానికి పలువురు పూల దండలు వేసి, నివాళులు తెలిపారు.డా. కర్రి మురళి శ్రీనివాస్ రెడ్డి. డా. సాక రాజు. డా. నక్కా నరేష్ కుమార్ లు మండలంలోని అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి అందరి చేత మన్ననలు పొందడం అభినందనీయమనిపంచాయతీ మట్టా రాము అన్నారు. అనంతరం మట్టా రాముకి సంస్థ తరపున డాక్టర్ కర్రి మురళి శ్రీనివాసరెడ్డి. నక్కా నరేష్ కుమార్ లు దుస్సాలువాతో ఘనంగా సన్మానించారు. సంస్థ వైస్ ప్రెసిడెంట్ డా. నక్కా నరేష్ కుమార్ ఆర్థిక సహాయంతో నెగిపూడి (ఎల్ ఇ) పాఠశాలలో బాల బాలికలకు తినుబండారాలను పంపిణీ చేశారు. మానవతా సంస్థ ప్రతినిధులు, అధ్యక్షులు శీరం విశ్వనాథం, సెక్రటరీ బండి ప్రసాద్, జిల్లా నెంబర్ కొత్త సత్యనారాయణమూర్తి, వైస్ ప్రెసిడెంట్ చదువుల వెంకట నరేంద్ర, పిటి కృష్ణారెడ్డి, గంగాధర్, పాల్గొని మానవతా సంస్థ తరఫున వాలీబాల్ క్రీడాకారుడు నక్కా సందీప్ కు ప్రోత్సాహ నిధిగా వెయ్యి రూపాయలను అందించారు. కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామి కవేత్త వెలగల అమ్మిరెడ్డి, దళిత నాయకులు జాలెం చిన్న, నెల్లి శ్రీనివాస్, పెదపాటి సురేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# నాయుడును ఆదర్శంగా తీసుకోవాలి





## పుట్టినరోజు వేడుకలో సిఐ యాదగిరి

**నరసాపురం, మేజర్‌న్యూస్ :** కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొవ్వలి యతి రాజరామ్మోహన్ నాయుడును ఆదర్శంగా తీసుకోవాలని పట్టణ సిఐ బి యాదగిరి అన్నారు. రామ్మోహన్‌నాయుడు పుట్టినరోజు వేడుక మంగళవారంఆయన స్వగృహంలోను, లెప్రసీ కాలనీలోనూ నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని రుస్తుం బాధ పంచాయతీలో గల లెప్రసీ కాలనీలో రామ్మోహన్ నాయుడు మిత్రుడు బండారు విశ్వమోహన్ సహకారంతో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిఐ యాదగిరి మాట్లాడుతూ కొవ్వలి ఫౌండేషన్ ఏర్పాటు చేసి నరసాపురం ప్రాంతంలో ఆపదలో ఉన్న ఎంతోమందిని ఆదుకుంటు న్నారన్నారు. ఈ ప్రాంతంలో ఆపదలో ఉన్న ప్రతి వారికి నాయుడు గుర్తుకు వస్తున్నారని అన్నారు. ప్రతినెల ఎంతోమంది అనారోగ్యంగా ఉన్న వారికి మందులు ఇవ్వడం, నిత్యవసర సరుకులు సరఫరా చేయటం తదితర కార్యక్రమాలను నాయుడు చేస్తున్నారని సిఐ అన్నారు. ఎన్నో కుటుంబాల్లో వెలుగులు నింపిన రామ్మోహన్ నాయుడును అందరూ ఆదర్శంగా తీసుకోవాలని ఆయన అన్నారు. లెప్రసీ కాలనీ వాసులకు స్వయంగా సీఐ వడ్డించి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. తొలుత నాయుడు నివాసంలో కొవ్వలి ఫౌండేషన్ ప్రెసిడెంట్,వైస్ ప్రెసిడెంట్ నిమ్మకాయల గోపాలరావు నీలిమ దంపతులు, సెక్రటరీ కొండా శ్రీధర్ చేతుల మీదుగా కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. అనంతరం బాణా సంచాలు కాల్చి మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమాలలో నాయుడు అభిమానులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మట్టి వినాయక విగ్రహాలు ఏర్పాటు చేయాలి

**– ఆర్డిఓ దాసిరాజు**

**నరసాపురం, మేజర్‌న్యూస్ :**పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయక ప్రతిమలను భక్తులు పూజించాలని రెవెన్యూ డివిజనల్ అధికారి దాసి రాజు అన్నారు. స్థానిక బస్టాండ్ ఎదురుగా ఉన్న చిన కనకదుర్గమ్మ ఆలయం వద్ద ఆదరణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మట్టి వినాయక విగ్రహాలు, వ్రత పుస్తకాలు, గుడ్డ సంచులను భక్తులకు తహసీల్దార్ అయితం సత్యనారాయణతో పాటు ఆర్డీవో దాసి రాజు పంపిణీ చేసి మాట్లాడారు. సాంప్రదాయబద్ధంగా గణేష్ చవితిని జరుపుకోవాలన్నారు. ప్లాస్టరాఫ్ ప్యారిస్, వివిధ రసాయన రంగులతో తయారు చేసిన వినాయకుని విగ్రహాలను కాకుండా మట్టితో తయారు చేసిన విగ్రహాలను వినాయక చవితి పూజలో వినియోగించాలని భక్తులకు సూచించారు. మన కుటుంబాన్ని ఎలా కాపాడుకుంటున్నామో అదే విధంగా సమాజంలో పర్యావరణ సమతౌల్యాన్ని కాపాడాలన్నారు. పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అన్నారు. నేటి సమాజంలో చాలామంది సౌకర్యవంత మైన జీవనానికి అలవాటుపడి ప్లాస్టిక్ సంచులను, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ ను ఎక్కువ వినియోగిస్తున్నారని, దాని వల్ల వాతావరణ కాలుష్యం, జల కాలుష్యం ఎక్కువగా ఏర్పడుతుం దన్నారు. ఆదరణ స్వచ్ఛంద సంస్థ సమాజానికి చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ఐ వి వి సత్యనారాయణ,



ఆదరణ ట్రస్ట్ చైర్మన్ బొడ్డు కృష్ణ భగవాన్, ప్రధాన కార్యదర్శి గంధం శ్రీ రామకృష్ణ, సహాయ కార్యదర్శి ముద్రగళ్ళ బాబు, డైరెక్టర్ నాగిడి రాంబాబు, ఎస్ఐ ముత్యాలరావు, ఏఎస్ఐ నాగరాజు, ప్రిన్సిపాల్ కనకరావు, ఏబీఎస్ మూర్తి, నూలి శ్రీనివాస్, చెన్నంసెట్టి నాగు, ఎన్ జీ ఎస్ ప్రసాద్, అగ్నిహోత్రం రవికిరణ్, ఉపాధ్యాయురాలు ఉప్పుగంటి రాజశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఈ.స్కూల్ సమస్యపై ఉద్యమం చేసిన వారిని పార్టీ పరంగా విమర్శలు చేయడంతగదు

### ఎమ్మెల్యే పితానిపై సర్పంచ్ తాడిపర్తి ప్రయాంక ఆరోపణలు



**పెనుమంత్ర, మేజర్ న్యూస్:**డిజిటలైజేషన్ రేషన్ కార్డుల పంపిణీలో భాగంగా,పెనుమంట గ్రామపంచాయతీ వద్ద జరిగిన సభలో పెనుమంత్ర ఎల్ఈ. స్కూల్‌కి సంబంధించిన సమస్య ను పరిష్కరించాలని ఉద్యమం చేసిన వారిని

మాజీ మంత్రి, ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ పార్టీ పరంగా విమర్శలు చేయడం తగదని గ్రామ సర్పంచ్ తాడిపర్తి ప్రయాంక,భర్త వైసిపి నాయకులు ప్రసన్న కుమార్ మంగళవారం ఒకప్రకటనలో వాపోయారు.ఎల్. ఈ. స్కూల్ లోని మూడు, నాలుగు, ఐదు తరగతులను, వేరే స్కూల్ కి తరలించే క్రమంలో, విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు, ఇష్టం లేకుండా, స్కూల్ కమిటీని తప్పుదోవ పట్టించిన వైనంపై, విద్యార్థులు వారి తల్లిదండ్రులు, గ్రామ సర్పంచ్ సంబంధిం చిన అధికారులు అందరికీ, ఫలుదాపాలుగా, ఫిర్యాదు చేసి, ధర్నా నిర్వహించడం జరిగిందని వారు అన్నారు. దీనిలో భాగంగా ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ ఇంటికి వెళ్లి, ఆ పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు వినతి పత్రం ఇవ్వడం కూడా జరిగిందని, అయితేకనీసం ఈ విషయంపై అప్పుడు స్పందించకపోగా, సభలో పితాని సత్యనారాయణ , వైసిపి వారు రెచ్చగొట్టి చేయించారని ,పది కిలోమీటర్ల దూరంలో ఉన్న ప్రైవేట్ స్కూలుకి పిల్లల్ని పంపించి చదివించడం లేదా, అర కిలోమీటర్ దూరంలో స్కూల్‌కి వెళ్లలేరా అని వ్యంగ్యంగా మాట్లాడడం పట్ల వారు నిరసన వ్యక్తం చేసారు.వైసిపి ప్రభుత్వం హయాంలో నాడు-నేడు కార్యక్రమం క్రింద 12 లక్షలతో గత సంవత్సరం అన్ని సౌకర్యాలు కల్పించిన స్కూలు,

మా స్కూలు బాగుంది అనే, సంతోష పడే లోపల పిల్లల్ని, వారికి ఇష్టం లేకుండా, పదిమంది ఉన్న వేరే స్కూల్‌కి, ఈ స్కూల్ నుండి 30 మంది విద్యార్థులను, తరలించడం ఎంతవరకు సమంజసమో ఎమ్మెల్యే ఆలోచన చేయడం మంచిదని వారు అన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డులు అందజేసిన విప్ నాయకర్



**నర్సాపురం, మేజర్‌న్యూస్** :పట్టణంలోని తెలగ కళ్యాణ మండపంలో లబ్ధిదారులకు క్యూఆర్ కోడ్ ఆధారిత "స్మార్ట్ రైస్ కార్డులను"ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ పంపిణీ చేశారు.పారదర్శకతతో మెరుగైన సేవలను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన ఈ స్మార్ట్ రైస్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం నియోజకవర్గంలో బొమ్మిడి నాయకర్ లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , పౌర సరఫరా మంత్రి నాదెండ్ల మనోహర్ పర్యవేక్షణలో క్యూఆర్ కోడ్ ఆధారిత స్మార్ట్ కార్డులను అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి భారీ స్థాయిలో పంపిణీ చేస్తున్నాం. దీని ద్వారా లబ్ధిదారులకు మరింత పారదర్శకంగా, వేగవంతంగా సేవలు అందుతాయి" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు, తాసిల్దార్ ఐ వి వి సత్యనారాయణ, కొల్లు పెద్దిరాజు, జక్కం బాబ్జి, కోటిపల్లి వెంకటేశ్వరరావు, మైల వసంతరావు, కొప్పాడి రవీంద్రనాథ్ ఠాగూర్, వాతాడి ఉమా, బందెల రవీంద్ర, గంటా కృష్ణ, దేశనీడి గంగాధర్, పొన్నాల నాగబాబు, పోలిశెట్టి నళిని, అంబటి అరుణ, తోట అరుణ, కొప్పడ కృష్ణవేణి, బొమ్మిడి కృష్ణమూర్తి, ఇం జేటి మేరీరత్నం నియోజకవర్గ జనసేన, టిడిపి, బిజెపి నాయకులు, జన సైనికులు,వీర మహిళలు, రేషన్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

## మదర్ థెరిస్సా సేవలను స్మరించిన ఎమ్మెల్యేచిర్రి బాలరాజు



**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్ :** మదర్ థెరిస్సాలోని ఆమె ప్రేమ, సేవా మార్గం ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిందని శాసనసభ్యులు చిర్రి బాలరాజు కొనియాడారు. మదర్ థెరిస్సా 115వ పుట్టినరోజు సందర్భంగా ఎమ్మెల్యే బాలరాజు మదర్ తెరిసాను స్మరించుకొని ఆమె చేసిన సేవలను గుర్తు చేస్తూ నిరుపేదలకు అండగా అనాథలకు అమ్మగా నిలిచిన ఆమె జీవితం నిజమైన మానవతా దర్పణం అని కొనియాడారు. భారత రత్న, నోబెల్ శాంతి బహుమతి వంటి గొప్ప అలంకరణలు పొందిన మదర్ థెరీసా తన సేవలను కొనసాగిస్తూనే జీవించారని గుర్తు చేశారు. మదర్ తెరిసా 115వ జయంతిని పురస్కరించుకుని, ఆమె సేవలను స్మరించుకుంటూ మనఃపూర్వక నివాళులు అర్పిద్దాం అని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ దయాగుణం సేవాభావం పెంపొందించుకొని తోటి వారిపట్ల సద్భావంతో మెలగాలని పిలుపునిచ్చారు.

# రాష్ట్రస్థాయి యోగా పోటీల్లో 'భూషణ్' కు బంగారు పతనం



**నూజివీడు,మేజర్ న్యూస్ :** రాష్ట్రస్థాయి యోగాసన పోటీలలో నూజి వీడుకు చెందిన యోగ అభ్యాసకులు పత్రి కనక భూషణ్ బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నారు. తాడేపల్లిగూడెంలోని సరస్వతి విద్యాలయంలో ఈనెల 21 నుండి 24వ తేదీ వరకు రాష్ట్రస్థాయిలో యోగాసన పోటీలు జరిగాయి. ఈ ఫోటోలలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి సుమారు 700కు పైగా యోగాబ్యాసకులు పాల్గొని విశేష నైపుణ్యాన్ని ప్రదర్శించారు. సుమారు 10 విభాగాలలో రాష్ట్రస్థాయిలో పోటీలు జరిగాయి. నూజివీడు కు చెందిన పత్రి కనక భూషణ్ బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని నెల రోజులపాటు జరిగిన యోగాసనాల కార్యక్రమంలో పత్రి కనక భూషణ్ పలు ప్రాంతాలలో యోగా శిక్షణ ఇచ్చి పలువురి మన్ననలు అందుకున్నారు. రాష్ట్రస్థాయి యోగాసనా పోటీలలో బంగారు పతకాన్ని సాధించిన కనక భూషణ్ ను పలువురు అభినందించారు. త్వరలో జరుగునున్న జాతీయ స్థాయి యోగాసన పోటీలకు ఎంపికైనట్లు కనక భూషణ్ మంగళవారం తెలిపారు.

# భీమవరంలోనే కలెక్టరేట్ : ఎమ్మెల్యే అంజిబాబు

- త్వరలో 25 ఎకరాల్లో సుందరీకరణంగా నిర్మాణం
- అపోహలు వద్దు తరలి వెళుతుంది అనేవి అవాస్తవం
- ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు



**భీమవరం,మేజర్ న్యూస్:** అపోహలు .. భ్రమలు .. అవాస్తవాలు వద్దు .. జిల్లా కలెక్టరేట్ భీమవరం నియోజక వర్గంలోనే ఉంటుంది.. ఎక్కడికి తరలివెళ్లదని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు)స్పష్టంచేశారు. మంగళవారం భీమవరం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జరిగినవిలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడారు. జిల్లా కలెక్టరేట్ అనేది అందరికీ ఉపయోగకరమైనదని, అందరూ అధికారులు ఒకే చోట ఉండాలన్నదే నా ఆలోచన అని,అన్ని కార్యాలయాలు ఒకే చోట ఉండాలంటే సుమారు 25 ఎకరాలు స్థలం కావాల్సి ఉందన్నారు.దాని కోసం దిరుసుమర్రు, గొల్లవానితిప్ప, తాడేరులో స్థలాలను చూస్తున్నామని, కలక్టరేట్ సుందరీకరణంగా ఉండేలా తీర్చిదిద్దుతామని అన్నారు. గతంలో తాను కలెక్టరేట్‌కు 5ఎకరాలు అందిస్తామన్నమని,కానీ 25 ఎకరాలు ఉండాలని, పెరేడ్ గ్రౌండ్,పార్కింగ్, వీఐపీల పార్కింగ్ ఇలా ఎన్నో వాటికి స్థలం ఎక్కువ కావలసి ఉందన్నారు. జిల్లాలో 7గురు ఎమ్మెల్యేలకు అనువుగానే భీమవరం నియోజకవర్గంలో కలెక్టరేట్‌ను ఏర్పాటు చేస్తామని, తరలి వెళ్లడం అనేది అవాస్తవమని అన్నారు.

**- లబ్ధిదారులకు త్వరలోనే టిడ్కో ఇళ్లు** –త్వరలోనే భీమవరం నియోజక వర్గ ప్రజల కలలను నిజం చేస్తామని, త్వరలోనే లబ్ధిదారులందరికీ టిడ్కో ఇళ్లను అందిస్తామని ఎమ్మెల్యే అంజిబాబు అన్నారు. ప్రస్తుతం 20 శాతం మాత్రమే పనులు చేయాల్సి ఉందని, వాటికి త్వరగా పూర్తి చేసి లబ్ధిదారులకు టిడ్కో ఇళ్లను అందిస్తామని అన్నారు. భీమవరం వీరవాసరంలో ఎన్ఆర్ జీఎస్ నిధులతో రోడ్లను అభివృద్ధి చేస్తామని, మిగిలిన రోడ్లను కూడా పూర్తి చేస్తామని అన్నారు.

**250 మందికి రూ.2 కోట్లు సీఎం రిలీఫ్ ఫండ్** – ఆపదలో ఉన్నవారికి సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో భరోసా ఇస్తుందని, 14 నెలల్లో 250 మందికి రూ.2,28,50,000లను సీఎం రిలీఫ్ ఫండ్ కింద అందించామని అన్నారు.ఇటీవలే భీమవరంలో నూతన ఫైర్ స్టేషన్ కు శంకుస్థాపన చేసుకున్నామని, వీరవాసరంలో కూడా ఏర్పాటు కూడా ప్రపోజల్ పెట్టామని అన్నారు.

**ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు** –భీమవరం నియోజకవర్గ ప్రజలందరికీ ఎమ్మెల్యే అంజిబాబు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరికీ సకలశుభాలు కలగాలని, అందరి జీవితాల్లో విఘ్నాలు తొలగిపోయి విజయాలు సిద్ధించాలని ఆకాంక్షించారు. కూటమి ప్రభుత్వం వినాయక చవితి మండపాలకు ఉచితంగా విద్యుత్ కనెక్షన్ ఇస్తుందని అన్నారు.

## మట్టి వినాయకులను పూజించండి - పర్యావరణాన్ని కాపాడండి

**తణుకు,మేజర్ న్యూస్ :** హిందువులందరూ అత్యంత భక్తిశ్రద్ధలతో పూజించే పండుగలో వినాయక చవితి ఒకటి. వాడవాడలా వినాయక ప్రతిమను పెట్టుకుని నవరాత్రి పూజలు నిర్వహిస్తూ ఉంటారు. పూజల అనంతరం వినాయకుని నిమజ్జనం చేస్తామని ఈ క్రమంలో రంగులతో కూడిన విఘ్నేశ్వరుడు ప్రతిమలు నీటిలో పడి నీటికాలుష్యం ఏర్పడుతుందని అటువంటివి జరగకుండా చూడాలని శ్రీ చైతన్య పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగ రజిని విద్యార్థులకు తెలియజేశారు. ఈరోజు పాఠశాలలో ముందస్తుగా నిర్వహించిన వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా విద్యార్థుల చేత పూజా నిర్వహించిరు.




# రైతులకు కూటమి ప్రభుత్వం అండ



- నష్టపోయిన వారిని పరామర్శించిన ఎమ్మెల్యే 'ఆరిమిల్లి '

**తణుకు,మేజర్ న్యూస్ :** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పంట నష్టపోయిన రైతులను కూటమి ప్రభుత్వం ఆదుకుంటుందని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ భరోసా ఇచ్చారు. మంగళవారం తణుకు నియోజకవర్గంలోని తణుకు, ఇరగవరం, అత్తిలి మండలాల పరిధిలో ముంపునకు గురైన వరి చేలను పరిశీలించారు. అనంతరం రైతులను పరామర్శించి నీటమునిగిన వరికి సస్యరక్షణ చర్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాధాకృష్ణ మాట్లాడుతూ తణుకు నియోజవర్గంలో మొత్తం 300 ఎకరాల్లో పంట నష్టం జరిగిందని వ్యవసాయ అధికారులు నివేదిక ఇచ్చినట్లు చెప్పారు. దీనికి సంబంధించి ఇప్పటికే మంత్రి అచ్చెంనాయుడుతో పాటు జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్లతో మాట్లాడి రైతులకు అన్ని రకాలుగా సహాయం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ఎమ్మెల్యే వెంట పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# పల్లెల నుండి తరలివచ్చిన వేలాది మంది వ్యాధిగ్రస్తులు



**పెదవేగి,మేజర్ న్యూస్ :** ఏలూరు పీఠాధిపతులు మోస్ట్ రెవరెండ్ పొలిమేర జయరావు డిడి పుట్టినరోజు పురస్కరించుకొని ఏలూరు పీఠం సాంఘిక సేవా కేంద్రం డైరెక్టర్, ఛాన్సలర్, జ్యూడిషియల్ వికార్ జనరల్ రెవరెండ్ ఫాదర్ టి.ఇమ్మానుయేల్ సారథ్యంలో విజయరాయిలో గల జైసాల్ శిక్షణ కేంద్రంలో ఉచిత మెగా వైద్య శిబిరం జరిగింది.వ్యాధుగ్రస్తులకు మేలు కరంగా నిర్వహించబడింది. ఈ వైద్య శిబిరమును ప్రారంభిస్తూ పేదలకు వైద్యం అందుబాటులో తెచ్చుటకు ఆరోగ్య పరిరక్షణ పై అవగాహన పెంపొందించుటకు ఉపయోగకరమైన ఖరీదైన మందులు ఉచితముగా పంపిణీ చేయబడుటకు ఔదార్యముతో రెవరెండ్ ఫాదర్ ఇమ్మానియేల్ ఎస్.ఎస్.ఎస్సీ. డైరెక్టర్ వారి సిబ్బంది వారం రోజులుగా పెదవేగి మండలంలోని, పరిసర నాలుగు మండలాల్లో గ్రామాలలో పర్యటించి పేద అనారోగ్యాలను తెలుసుకొని అధిక సంఖ్యలో హాజరు కావడానికి ఏర్పాట్లు చేశారు.ఈవైద్య శిబిరమును విజయ వంతం చేయుటకు మందులు, కళ్లజోళ్ళు ఉచితముగా సరఫరా చేయుటకు గుత్తం క్యాన్సర్ హాస్పిటల్, రవికిరణ్ కంటి ఆసుపత్రి,రెడ్ క్రాస్ సొసైటీ,పెరికె వరప్రసాద్ ఫౌండేషన్, మానవతా సంస్థ, ప్రభ అభ్యుదయ సేవా సమితి, ఏపీ ఎస్ ఎస్ డైరెక్టర్ రెవరెండ్ ఫాదర్ టీ ప్రసాద్ సెయింట్ జోసెఫ్ దంత వైద్య కళాశాల శ్రీకృష్ణ ఆర్థోపెడిక్ హాస్పిటల్ విన్సెంట్ ది పాల్ సొసైటీ ఫాదర్ లూయి పజ్జోలి ఆసుపత్రి జననీ ప్రసూతి ఆసుపత్రి వారు ఉదారంగ సేవలు అందించారు. ఏలూరు పీఠాధిపతులు మోస్ట్ రెవ.జయరావు పొలిమేర తో రెవరెండ్ ఫాదర్ రాజు కోశాధికారి విజయరాయి విచారణ కర్తలు దివాకర్ దెందులూరు విచారణ కర్తలు రెవరెండ్ ఫాదర్ అమ్మన రాజా జైసాలుకు ప్రవేశించగానే నైపుణ్య శిక్షణ పొందుతున్న 50 మంది పైగా ఉన్న యువతి యువకులు కన్నుల పండుగ కోలాటం ముత్యాలతో ప్రదర్శించారు.ఈ కార్యక్రమం తలపెట్టిన నాటినుండి సాంఘిక సేవ కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్ కృపానందం,కె. మాథ్యూ, ఎం సతీష్, వై పీటర్,యస్ కాసు, ఎల్ మరియన్న, ప్రభాకర్,లూర్దు రాజు ఏర్పాట్లు చేశారు. వైద్య శిబిరమునకు అనువైన ఏర్పాటు చేయుటలో జై సాల్ మేనేజరు ఎన్ వీరస్వామి ప్రోత్సాహపూర్వ సహకారముతో సిబ్బంది నైపుణ్య శిక్షణ విద్యార్థులు శ్రమించి వైద్య శిబిరమును విజయవంతం చేశారు. ఈ వైద్య శిబిరంలో జానంపేటలో గల మరియపురం క్యాంపస్ నుండి వివిధ సభల గురు విద్యార్థులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో డి అబ్రహం మాస్టర్ సంధాన కర్తగా వ్యవహరించారు.



## పర్యావరణహితంగా పూజలు చేద్దాం

### - ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్

**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్ :** పర్యావరణాన్ని పరిరక్షించే విధంగా వినాయక చవితి పండుగను నిర్వహించు కోవాలని ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ ప్రజలను కోరారు. యువ నాయకుడు తోట రాజ పుట్టినరోజు సందర్భంగాస్థానికజనసేన కార్యాలయంలో మంగళవారం మట్టి గణపతి ప్రతిమలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే శ్రీనివాస్ మాట్లాడుతూ వినాయక చవితి పండుగను పర్యావరణహితంగా నిర్వహించే విధంగా మట్టి గణపతి ప్రతిమలను ఉచితగా పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు.వివిధ రకాల రసాయనాల తో, రంగులతో కూడిన వినాయక ప్రతిమలను, విగ్రహాలను వాడటం వల్ల పర్యావరణానికి ఎంతో హాని కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నీలపాల దినేష్ యాదవ్, వర్తనపల్లి కాశి,గుండిమొగుల సురేష్, సజ్జ సుబ్బు, జడ్పీటీసీ ముత్యాలు ఆంజనేయులు, పుల్ల బాబీ, ముదన ప్రసన్న, నీరుకొండ పండు ముత్యాలు సూర్యనారాయణ (పెద్ద పండు ) పంతం సతీష్ గట్టిం నాని,చాపల రమేష్, నడపన ఆచూత్ జనసేన వీర మహిళలు,అభిమానులు పాల్గొన్నారు.


















# వినాయక చవితి ఉత్సవాల్లో జాగ్రత్తలు పాటించాలి : ఎస్సై



**కుకునూర్, మేజర్‌న్యూస్ :** తాసిల్దార్ కార్యాలయంలో అధికారులకు మరియు వినాయక చవితి కమిటీ సభ్యులకు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశంలో స్థానిక ఎస్సై రాజారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించే కమిటీ సభ్యులు ముందుగా సంబంధిత పోలీసు అధికారుల యొక్క అనుమతిని తీసుకోవాలని, ఉత్సవ విగ్రహాలను రోడ్డుకు అంతరాయం లేకుండా ట్రాఫిక్కు ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేసుకోవాలని వినాయక చవితి మండపాల వద్ద ఎక్కువ శబ్ద కాలుష్యం చేసే స్పీకర్లను ఉపయోగించరాదని, స్పీకర్లను ఉదయం 6.00 గంటల నుండి రాత్రి 10.00 గంటల వరకు మాత్రమే వినియోగించాలని, ఉత్సవ కమిటీ సభ్యులు ఉత్సవ మండపాల వద్ద భక్తుల యొక్క క్యూ లైన్ లను పాటించే విధముగా చూడవలసిన బాధ్యత ఉత్సవ కమిటీ వారిదేనని,ఉత్సవ మండపాలు వద్ద విగ్రహాలకు భద్రతగా కమిటీ సభ్యులు రాత్రులు మండపాలు వద్దనే ఉండాలని వినాయక నిమజ్జనం చేసే సమయాలను మరియు రూట్ మ్యాప్ ను ముందుగా పోలీసు వారికి తెలియ చేయాలి అని, .వినాయక చవితి మండపాల వద్ద ట్రాఫిక్ కు ఎటువంటి అంతరాయం కలగకుండా వాహనాలను ఒక ప్రక్కగా పార్కింగ్ చేసేలాగా ఏర్పాట్లను చేయాలి అని,ఉత్సవ మండపాలలో మండే స్వభావం కలిగినటువంటి వాటితో జాగ్రత్తలు తీసుకుంటూ విద్యుత్ అలంకరణల పట్ల తగిన జాగ్రత్తలు వహించి ఎటువంటి ప్రమాదాలు జరగకుండా చూడాలని ఉత్సవ కమిటీలు ఉత్సవ పందిర్లను ఏర్పాటు చేసుకునే విషయాలలో సంబంధిత అధికారులు యొక్క అనుమతిని పొందాలని, వినాయక ఉత్సవ మండపాల వద్ద గాని ఊరేగింపులలో గాని బాణసంచాను ఉపయోగించరాదని,వినాయక నిమజ్జనం సమయంలో ఆశీల డాన్సులను గాని డీజే శబ్దాలు కలిగే వాడుకుని నిరోధించాలని,వినాయక చవితి ఉత్సవాల నిర్వాహకులకు ఏలూరు జిల్లా పోలీస్ యంత్రాంగం సహాయ సహకారాలను అందిస్తుందని ఉత్సవ కమిటీ సభ్యులు అందరూ పోలీస్ డిపార్ట్మెంట్ సూచించే సూచనలు ఆదేశాలను పాటించి ఆనందంగా ఉత్సవాలను నిర్వహించుకోవాలని, పెద్ద విగ్రహాలను ఏర్పాటు చేసే మండపాలు వద్ద తప్పనిసరిగా తాత్కాలిక సీ సీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రమేష్ బాబు ఎంపీడీవో నరసింహారావు ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి బహిరంగ క్షమాపణలు చెప్పాలి

**– లేని పక్షంలో రూ.10 కోట్లకు పరువు నష్టం దావా : సోమయ్య**

**ఏలూరు, మేజర్ న్యూస్:** సిపిఎం ఏలూరు జిల్లా కార్యదర్శి ఎ.రవి 24వ తేది ఆదివారం విడుదల చేసిన పత్రికా ప్రకటన పూర్తి తప్పుల తడకని, అవివేకం, అజ్ఞానంతో కూడుకున్నదని సిపిఎం ఏలూరు నగర పూర్వ కార్యదర్శి బి.సోమయ్య సోమవారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. బి.సోమయ్య రాజకీయ జీవితం 1978 నుండి 2025 వరకు ఎక్కడ ఎలాంటి అవినీతి, అక్రమాలకు పాల్పడ లేదని తెలిపారు. ఈనెల 5వ తేదీన విద్యుత్ సౌధ భవనం వద్ద జరిగిన ధర్నాకు 20 మంది నాయకులు ఒక్కొక్కరుగా వస్తే సోమయ్య ఒక్కడే 25 మంది సామాన్య ప్రజలను తీసుకువచ్చాడని తెలిపారు. నిన్నటికి నిన్న ఫ్రీ బస్సు వల్ల నష్టపోతున్న ఆటో డ్రైవర్లకు న్యాయం చేయాలని కోరుతూ జరిగిన ర్యాలీ, ధర్నాకు నాయకత్వం వహించాడని తెలియజేశారు. సోమయ్య పై నిందలు వేస్తే సూర్యుడిపై ఉమ్మి వేయడం లాంటిదని తెలిపారు. సోమయ్యకు అవినీతి పరుడనే ముద్ర వేసేముందు ఎలాంటి అవినీతికి పాల్పడ్డాడు? అవినీతిపై ఎవరు ఫిర్యాదు చేశారు? అవినీతిని ఏ విచారణ కమిటీ నిర్ధారించింది? వివరాలు బహిరంగపరచాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి, ఆయన భార్య శ్యామలా రాణి పార్టీని,సంఘాలను అడ్డం పెట్టుకొని, అమాయక ఏజెన్సీ గిరిజను లను మోసగించి, కోట్లాది రూపాయల అవినీతికి పాల్పడిన వివరాలు ఆధారాలతో సహా బయటపెడతానని తెలిపారు. ఇప్పటికే ఏలూరు నగరంలో పార్టీని అడ్డం పెట్టుకొని కోట్లాది రూపాయల అవినీతికి పాల్ప డ్డ ఏ.రవి ఫెవికోల్‌శిష్యుల అవినీతి భాగోతాన్ని రాష్ట్రంలోనే అతిపెద్ద కుంభకోణాన్ని ఆధారాలతో సహా నిరూపించానని, ఏ.రవి శిష్యులు ముగ్గురు అవినీతిపరులు అడ్రస్ లేకుండా పోయారని తెలిపారు. దొంగోడే దొంగ దొంగ అని అరిచినట్లు ఉంది ఏ.రవి వ్యవహారం అని విమర్శించారు.ఏ. రవి ఆయన భార్య ఇద్దరు పార్టీ హోల్ టైమర్లుగా పని చేస్తుంటే పాలకొల్లులో 40 లక్షల రూపాయలతో ఇల్లు ఎలా కట్టాడని? ప్రశ్నించారు. సోమయ్య అవినీతి, అక్రమాల వల్ల,పార్టీ విచ్ఛిన్నకర కార్యక్రమాల వల్ల ఒక్క పార్టీ సభ్యుడైన తగ్గిపోయాడా? ఆధారాలు చూపాలని డిమాండ్ చేశారు.ఏ.రవి తప్పుడు ప్రకటనకు వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రూ.10 కోట్లకి నష్టం ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని తెలిపారు.



## రైజింగ్ ఇండియాకి సంబంధించి విద్యార్థులు భారీ ర్యాలీ

**కైకలూరు,మేజర్‌న్యూస్:** స్థానిక కైకలూరు పట్టణం ఆటపాకలో ఉన్నటువంటి శ్రీ చైతన్య స్కూల్లో స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాంలో భాగంగా ఈ నెలకు రైసింగ్ ఇండియా సంబంధించి ప్ల కార్డులు నినాదాలతో భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీలో ఇండియా అభివృద్ధి చెందుతున్న అంశంపై గురించిన నినాదాలతో రోడ్లన్నీ మార్మోగాయి. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ డి. సురేంద్ర భారత దేశ శాస్త్ర సాంకేతిక అభివృద్ధి గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పశ్చిమగోదావరి జిల్లా ఏజిఎం ఎస్ పార్థసారధి ఏలూరు రీజనల్ ఇంచార్జ్ సిహెచ్ ఉదయ భాస్కర్, జోనల్ అకాడమిక్ అసిస్టెంట్ కోఆర్డినేటర్ సిహెచ్ వెంకటేశ్వరరావు,ఏవో పి దానయ్య ,నరేష్ కుమార్,జిఎస్ బాబు,కే.స్వర్ణలత,విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గ్రామ సర్పంచ్ ఆరోపణలు నిరాధారమైనవి

**– విలేకర్ల సమావేశం పెట్టి ఖండించిన నత్తగుల్లపాడు గ్రామస్తులు**



**కైకలూరు, మేజర్ న్యూస్,** కొల్లేరు గ్రామాల్లో బలే యేసు రాజు రెడ్ బుక్ రాజ్యాంగం నడిపిస్తున్నాడని మా ఊరు సర్పంచ్ ముంగర రామకృష్ణరాజు చేసిన ఆరోపణలు నిరాధారమైనవని నత్తగుల్లపాడు గ్రామస్తులు నబిగారి కృష్ణానంద రావు, ముంగర తామస్, ఘంటసాల చందు, నబిగారి ఏడుకొండలు తెలిపారు.మంగళవారం మండలంలోని నత్తగుల్లపాడు గ్రామంలో కూటమి నాయకులు మరియు గ్రామస్తులు మీడియా సమావేశం ఏర్పాటు చేసి సర్పంచ్ చేసిన ఆరోపణలను ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్పంచ్ ముంగర రామకృష్ణ రాజు గెలిచిన నాటి నుండి నేటి వరకు గ్రామంలో ఎటువంటి అభివృద్ధి పనులు చేయకపోగా గ్రామ అభివృద్ధికి సహకరించే టిడిపి నాయకులు భలే యేసురాజు పై నిందలు వేయడం దారుణం అన్నారు. సర్పంచ్ గ్రామంలో ఎవరికి అందుబాటులో ఉండేవారు కాదని, ఎప్పుడో ఒకసారి చుట్టం చూపు కింద వచ్చి గ్రామ సొమ్ము మరియు పంచాయతీలో వచ్చిన రూ 60 లక్షల ఆదాయాన్ని అవినీతి చేసి గద్వాల్ లో చేపల చెరువు చేసుకునేవారని ఆరోపించారు. ఇప్పుడు గ్రామస్తులు ఆ డబ్బులు అడగడంతో ఏం చేయాలో తెలియక వారిపై నిందలు వేయటం సరికాదన్నారు.

గడిచిన నాలుగేళ్లలో సర్పంచ్ గ్రామంలో ఏ ఒక్క అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాదిలోనే స్థానిక శాసనసభ్యులు డాక్టర్ కామినేని శ్రీనివాస్, టిడిపి నాయకులు బలే యేసు రాజు, కొల్లి బాబీల నాయకత్వంలో సిసి రోడ్లు నిర్మించుకున్నామని అభివృద్ధి అంటే ఇది కదా అని ధీమా వ్యక్తం చేశారు. చేయని పనులు చేసినట్లు సర్పంచ్ రాసుకుని పంచాయతీ సొమ్ము తినేసాడని, గ్రామంలో చెరువుల నుంచి వచ్చే డబ్బులు, జల జీవన్ మిషన్ పైప్ లైన్ కలెక్షన్ నిమిత్తం డబ్బులు వసూలు చేయడం, ఇళ్ల స్థలాల పూడికల విషయంలో ఇలా మొత్తంగా రూ 60 లక్షలు అవినీతి చేశాడని వివరించారు. ఇప్పటికైనా సర్పంచ్ నిరాధారమైన ఆరోపణలు చేయడం మానుకోవాలని లేకపోతే తగిన బుద్ధి చెప్పే రోజులు దగ్గరలో ఉన్నాయని హెచ్చరించారు.

## ఎస్టీ కాలనీలో న్యాయ విజ్ఞాన సదస్సు




**నర్సాపురం, మేజర్‌న్యూస్ :**మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలోని 29వార్డు రైల్వే స్టేషన్ సమీపంలో ఎస్టీ కాలనీ వాసులకు న్యాయ విజ్ఞానం పై అవగాహన సదస్సు ను మంగళవారం నిర్వహించారు. ప్యానల్ అడ్వొకేట్స్ నక్క ఆనంద్, చాముండేశ్వరి పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా నక్కా ఆనంద్ మాట్లాడుతూ సమాజంలో ఎస్టీ కుటుంబాలకు ప్రభుత్వ పరంగా అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగింది అని తెలిపారు. చాముండేశ్వరి మాట్లాడుతూ సుప్రీంకోర్టు,హైకోర్టు ఆదేశాల మేరకు ఉచిత న్యాయం జరిగేలా చర్యలు చేపట్టారు అని, బాల్య వివాహాలు ను అరికట్టాలని, అలా చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. ఐ సిడియస్ సూపర్ వైజర్ పద్మావతి మాట్లాడుతూ ఆడపిల్లలకు 18 సంవత్సరాలు నిండాలని, అబ్బాయికి 21 సంవత్సరాలో పెళ్లి చేయాలని, అలా చేయని పక్షంలో ఆడపిల్ల చిన్న వయసులోనే గర్భ దాల్చితే అనారోగ్యంతో బాధపడవాల్సొస్తుంది అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పి ఎల్ వి యం విజయకుమార్, కవురు పెద్దిరాజు, ఏ ఎన్ఎం లు, ఆశా వర్క్ లు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణుని బోధనలే శరణ్యం

**– టిడిపి నేత కాపా శ్రీనివాసరావు**



**నూజివీడు మేజర్ న్యూస్:** సమాజ సర్వతో ముఖాభివృద్ధికి భగవాన్ శ్రీకృష్ణుని బోధనలే శరణ్యమని నూజివీడు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, నూజివీడు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు, రావిచెర్ల గ్రామ సర్పంచ్ కాపా శ్రీనివాసరావు చెప్పారు. త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి, హిందూ జ్ఞాన వేదిక ఆధ్వర్యంలో రావిచెర్ల గ్రామంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు కాపా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. శ్రీ కృష్ణాష్టమి పురస్కరించుకుని ప్రారంభమైన వేడుకలు మంగళవారం ముగిసాయి. 11 రోజులపాటు శ్రీకృష్ణ భగవానుడికి కాపా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో ముగింపు వేడుకలను కనుల పండుగగా నిర్వహించారు. కృష్ణం వందే జగద్గురుం అంటూ శ్రీకృష్ణ భగవానుని విగ్రహాన్ని గ్రామ వీధులలో ఘనంగా ఊరేగించారు.చిత్ర చిత్ర వేషాలతో పాటు పలువురు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా కాపా శ్రీనివాసరావు మాట్లాడుతూ గత దశాబ్ద కాలంగా గ్రామంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు నిర్వహించి, శ్రీకృష్ణ భగవానుని ఆశీస్సులు ప్రజలకు అందిస్తున్నామని చెప్పారు. శ్రీకృష్ణుని బోధనలు శరణ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సమితి ప్రతినిధులు కాపా మహేష్, కృష్ణ, ప్రశాంతి, సాయి, మమత పాల్గొన్నారు

### ఆగర్రు సొసైటీ అధ్యక్షునిగా మేడిది జాన్ డేవిడ్ రాజ్



పాలకొల్లు,మేజర్‌న్యూస్: మండలంలో ఆగర్రు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం త్రీ మెన్ కమిటీ ప్రమాణ స్వీకారం జరిగింది, అధ్యక్షులుగా మేడిది జాన్ డేవిడ్ రాజు, మెంబర్స్ గా పెన్మెత్స సూర్యనారాయణ రాజు,పోల్నాటి నాగేశ్వరరావు ప్రమాణ స్వీకారం చేశారు, సభాధ్యక్షులుగా పాముల రజిని కుమార్ వ్యవహరించారు, గండేటి వెంకటేశ్వరరావు వీరిచే ప్రమాణ స్వీకారం చేయించారు. ముఖ్యఅతిథిగా నరసాపురం ఆర్డీవో దాసిరాజు విచ్చేశారు. జాన్ డేవిడ్రాజును అభినందించారు, జాన్ డేవిడ్ రాజు మాట్లాడుతూ జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు రాజకీయ ప్రస్థానంఈసొసైటీ అధ్యక్షునిగా చేశారని, అదే స్ఫూర్తితో రైతులకు మేలు చేసే విధంగా పనిచేస్తానని అన్నారు,పాలకొల్లు వ్యవసాయ మార్కెటింగ్ యాడ్ చైర్మన్ కోడి విజయభాస్కర్ మాట్లాడుతూ వ్యవసాయ పరపతి సంఘాల ద్వారా రైతులు సబ్సిడీతో కూడిన వ్యవసాయ రుణాలను పొందవచ్చని, పాడి పశువులకు, ఎరువులు పొందడం వల్ల చిన్న సన్నకారు రైతులు కు ఎంతో మేలని అన్నారు, ఈ కార్యక్రమంలో పెచ్చెట్టి బాబు, నీటి సంఘం అధ్యక్షులు పులకండం రాఘవులు, గొట్టుముక్కుల సూర్యనారాయణ రాజు, వద్దే ఘని, ఉన్నమట్ల కపర్ది, పలువురు ప్రసంగించారు.

# నిబంధనల ప్రకారం గణేష్ ఉత్సవాలు జరపాలి

## డి.ఎస్.పి వెంకటేశ్వరరావు ఆదేశం



**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్:** నిబంధనల ప్రకారం గణేష్ ఉత్సవాలను నిర్వహించాలని పోరవరం డిఎస్పి వెంకటేశ్వరరావు గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులను ఆదేశించారు. మంగళవారం జీలుగుమిల్లి పోలీస్ స్టేషన్ లో డివిజన్ పరిధిలో పోలీస్ రివ్యూ క్రైమ్ మీటింగ్ నిర్వహించిన అనంతరం గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలను ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం నిర్వహించాలన్నారు మండపాల వద్ద డీజే సౌండ్ సిస్టంతో ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూసుకోవాలన్నారు. మండపాల వద్ద అశ్లీల నృత్యాలు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కమిటీ వారికి గణేష్ ఉత్సవాలలో పాటించవలసిన నియమ నిబంధనలు తెలియజేయడం జరుగుతుందని దాని ప్రకారం ఉత్సవాలు నిర్వహించాలని అన్నారు. 11 రోజుల్లోపు గణేష్ నిమజ్జనాలు చేయాలని అప్పటివరకు మాత్రమే అనుమతించబడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలవరం జీలుగుమిల్లి కుక్కునూరు సర్కిల్ ఇన్స్పెక్టర్లు బాల సురేష్ బాబు, వెంకటేశ్వరరావు, రమేష్ బాబు, ఏడు మండలాల సబ్ ఇన్స్పెక్టర్లు గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయక విగ్రహాలు

– తాహసిల్దార్ ఎస్ కె లతీఫ్ పాషా






**ముదినేపల్లి ,మేజర్న్యూస్ :** పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయక విగ్రహాలు ఉపయోగించాలని తాహసిల్దార్ ఎస్.కె లతీఫ్ పాషా అన్నారు. ముదినేపల్లి రెవెన్యూ,ఎంపీడీవో,ఎంఈఓ , వ్యవసాయశాఖ , డ్వాక్రా కార్యాలయాల్లో గౌతమ్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల విద్యార్థులు తయారుచేసిన వినాయక మట్టి విగ్రహాలను తాహసిల్దార్ ప్రదర్శించి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆక్సైడ్ రంగులు పర్యావరణానికి ముప్పు కలిగిస్తుందన్నారు.పర్యావరణ కాలుష్యం ఏర్పడకుండా వినాయక చవితి పర్వదినాన్ని మట్టి వినాయక విగ్రహాలను ఉపయోగించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బి మదన్ కిషోర్ , ప్రిన్సిపాల్ రాజ్యలక్ష్మి , ఉపాధ్యాయులు కొత్తూరు వెంకటసుబ్బయ్య,నాగమణి , కావ్య , విద్యార్థులు పాల్గొన్నారు.

## జనసేన ఆధ్వర్యంలో మట్టి గణనాథుడు పంపిణీ



**జీలుగుమిల్లి,మేజర్న్యూస్:** వినాయక చవితి సందర్భంగా మండల జనసేన పార్టీ ఆధ్వర్యంలో మట్టి గణపతులను నాయకులు పంపిణీ చేశారు. జనసేన నాయకులు మాట్లాడుతూ మట్టి గణనాథుడి వలన పర్యావరణ పరిరక్షణకు మేలు జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పసుపులేటి రాము, నాయకులు కోల మధు, కోలా ధర్మరాజు, బండారు అనిల్,శ్యామల శేఖర్ ,బి .బాలాజీ, కూటమి నాయకులు గారపాటి శ్రీను ,ధారా మధు, తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు నాయుడు చిత్రపటానికి అగ్నికుల క్షత్రియులు పాలాభిషేకం



**పాలకొల్లు,మేజర్న్యూస్:** ఎలమంచిలి మండలం లక్ష్మీ పాలెం గ్రామంలో ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు, అగ్నికుల క్షత్రియుల కాలనీలో రూ 35 లక్షల వ్యయంతో సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను నిర్మించినందుకు కృతజ్ఞతగా టిడిపి గ్రామ బీసీ సెల్ అధ్యక్షులు పే సింగి యేసు బాబు ఆధ్వర్యంలో గ్రామస్తులు అందరూ కలిసి పాలాభిషేకం చేశారు, ఈ సందర్భంగా సాండ్, బోట్స్ మెన్ అసోసియేషన్ అధ్యక్షులు, పాలకొల్లు నియోజకవర్గ అగ్నికుల క్షత్రియుల సంక్షేమ సంఘం అధ్యక్షులు పేసింగి యేసు బాబు మాట్లాడుతూ కూ టమీ ప్రభుత్వం అగ్నికుల క్షత్రియుల కు భరోసా పదివేల నుంచి 20 వేల వరకు ఇచ్చి ఆదుకుంటున్నారని, అగ్నికుల క్షత్రియులకు ఏ కష్టం వచ్చినా రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు తమ కుటుంబాలకు భరోసాగా ఆదుకుంటున్నారని, కాలనీల అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నారని ఈ సందర్భంగా అన్నారు,

# ఆగర్రు సొసైటీ అధ్యక్షునిగా మేడిది జాన్ డేవిడ్ రాజ్



పాలకొల్లు, మేజర్న్యూస్: మండలంలో ఆగర్రు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం త్రీ మెన్ కమిటీ ప్రమాణ స్వీకారం జరిగింది,అధ్యక్షులుగా మేడిది జాన్ డేవిడ్ రాజు, మెంబర్స్‌గా పెన్మెత్స సూర్య నారాయణ రాజు, పోలినాటి నాగేశ్వరరావు ప్రమాణ స్వీకారం చేశారు, సభాధ్యక్షులుగా పాముల రజిని కుమార్ వ్యవహరించారు, గండేటి వెంకటేశ్వరరావు వీరిచే ప్రమాణ స్వీకారం చేయించారు, ముఖ్యఅతిథిగా నరసాపురం ఆర్డీవో దాసిరాజు విచ్చేశారు,జాన్ డేవిడ్రాజును అభినందించారు, జాన్ డేవిడ్ రాజు మాట్లాడుతూ జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు రాజకీయ ప్రస్థానం ఈ సొసైటీ అధ్యక్షునిగా మొదలైందని, అదే స్ఫూర్తితో రైతులకు మేలు చేసే విధంగా పనిచేస్తానని అన్నారు, పాలకొల్లు వ్యవసాయ మార్కెటింగ్ యాడ్ చైర్మన్ కోడి విజయభాస్కర్ మాట్లాడుతూ వ్యవసాయ పరపతి సంఘాల ద్వారా రైతులు సబ్సిడీతో కూడిన వ్యవసాయ రుణాలను పొందవచ్చని, పాడి పశువులకు, ఎరువులు పొందడం వల్ల చిన్న సన్నకారు రైతులు కు ఎంతో మేలని అన్నారు, ఈ కార్యక్రమంలో పెచ్చెట్టి బాబు, నీటి సంఘం అధ్యక్షులు పులకండం రాఘవులు, గొట్టుముక్కుల సూర్యనారాయణ రాజు, వద్దే ఘని, ఉన్నమట్ల కపర్ది, పలువురు ప్రసంగించారు,

# స్వర్ణాంధ్ర కళాశాలలో కార్యదర్శులకు శిక్షణ



**నర్సాపురం రూరల్, మేజర్న్యూస్ :** మండలంలోని సీతారాంపురంలో గల స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కళాశాలలో లేఅవుట్ రెగ్యులరేషన్ స్కీం 2020, బిల్డింగ్ నిర్మాణ అనుమతులపై కార్యదర్శులకు మంగళవారం శిక్షణ ఇచ్చారు. ఏలూరు అర్బన్ డెవలప్ అథారిటీ అధికారులు, స్థానిక డిఎల్‌పి ఓ, పంచాయతీల విస్తరణ అధికారులు తదితరులు ఈ స్కీములపై అవగాహన కల్పించారు. డివిజన్లోని వివిధ మండలాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రజలకు నమ్మకం కలిగేలా ఫిర్యాదులు పరిష్కరించండి

– పోలీసులను ఆదేశించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్ :** ప్రజలకు నమ్మకం కలిగేలా ఫిర్యాదులను పరిష్కరించాలని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు పోలీసులను ఆదేశించారు మంగళవారం నియోజకవర్గంలోని డి.ఎస్.పి, సర్కిల్ ఇన్స్పెక్టర్ల, సబ్ ఇన్స్పెక్టర్లతో శాంతిభద్రతలు, లా అండ్ ఆర్డర్ అంశాలపై ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలరాజు మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు భద్రంగా నమ్మకంగా ఉండే విధంగా శాంతిభద్రతలు పటిష్టంగా అమలు చేయాలని సూచించారు. చిన్న చిన్న గొడవలు పెద్ద సమస్యలుగా మారకుండా గ్రామస్థాయిలో ప్రజలతో పోలీసులు సమన్వయం కలిగి ఉండాలని సూచించారు. ముఖ్యంగా యువతలో మత్తు పదార్థాల వాడకాన్ని అరికట్టడానికి ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు.అలాగే నేరాలు, అక్రమ రవాణా, జూదం, మద్యం అక్రమ రవాణా లాంటి వాటిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ప్రజలకు నమ్మకం కలిగే విధంగా ప్రతి ఫిర్యాదును సమయానికి పరిష్కరించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ సమావేశంలో పోలవరం డి.ఎస్.పి. ఎం.వెంకటేశ్వరరావు, జీలుగుమిల్లి, పోలవరం సర్కిల్ ఇన్స్పెక్టర్లు బి.వెంకటేశ్వరరావు, బాల సురేష్ బాబు, రమేష్ బాబు, ఏడు మండలాల ఎస్ఐలు పాల్గొన్నారు.

# భార్య చేతిలో భర్త హత్య

## కొట్టాలపర్రు గ్రామంలో కలకలం





**పెనుగొండ, మేజర్న్యూస్ :** పెనుగొండ మండలం కొట్టాలపర్రు గ్రామ పరిధిలోని వీరప్ప చెరువు వద్ద సోమవారం రాత్రి దారుణ హత్య జరిగింది. కుటుంబ విభేదాలు తీవ్రరూపం దాల్చడంతో భార్య తన భర్తను హత్య చేసిన ఘటన గ్రామంలో తీవ్ర కలకలం రేపుతోంది.మృతుడు కావురు వెంకటనారాయణ (52), తండ్రి దివంగత కృష్ణమూర్తి, వీరప్ప చెరువు, కొట్టాలపర్రు గ్రామానికి చెందినవారు. వెంకటనారాయణ భార్య 45 సంవత్సరాల వయసు గల కావురు అనంతలక్ష్మి తో తరచూ కుటుంబ కలహాలు జరుగుతున్నాయని స్థానికులు తెలిపారు. సోమవారం రాత్రి ఘర్షణ సమయంలో ఆమె భర్తపై దాడి చేసి తీవ్ర గాయాలు కలిగించడంతో ఆయన అక్కడికక్కడే మృతిచెందాడు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. కాగా వీరిరువురి మధ్య చిన్నపాటి గొడవలు తరచూ జరిగేవి. కానీ ఇంత దారుణం జరుగుతుందని ఊహించలేదు,అని గ్రామస్థులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి



**పెనుగొండ, మేజర్ న్యూస్ :** మునమర్రు గ్రామమునకు చెందిన తానేటి సత్యానందం, వయస్సు (37) అనే యువకుడు మంగళవారం మద్యాహ్నం సుమారు ఒంటి గంట సమయములో తన మోటార్ సైకిల్ పై పెరవలి వెళ్లు చుండగా పెనుగొండ గ్రామములోని ఇండియన్ గ్యాస్ గోడౌన్ సమీపములో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. నరసాపురం–నిడదవోలు మెయిన్ రోడ్డు పై కూల్ డ్రింక్స్ వ్యాన్ ను దాని డ్రైవర్ అతి వేగముగా నడిపి ఎదురుగా సత్యానందం మోటార్ సైకిల్ ను ఢీకొనడంతో తలకు బలమైన గాయాలు తగిలి అక్కడికి అక్కడే మృతి చెందాడు. మృతుని బంధువు దిగమర్తి ఎల్లయ్య ఫిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పెనుగొండ ఎస్ ఐ కొప్పిశెట్టి గంగాధర రావు తెలిపారు.

## మాజీ సిఎం జగన్‌తో రైతు విభాగం నేత వడ్డి భేటీ



**తాడేపల్లి / తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్:** తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర మాజీ అప్పడా వైస్ చైర్మన్ వైస్సార్ సీపీ రైతు విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్డి రఘురామ్ నాయుడు.

## రంగా విగ్రహానికి పేడ పూసిన వ్యక్తులు అరెస్ట్



**కైకలూరు,మేజర్‌న్యూస్ :** ఈనెల 22వ తారీఖున ఆంధ్ర, తెలంగాణలో సంచలనం సృష్టించిన కలిదిండి మండలం ,సానా రుద్రవరం గ్రామంలో వంగవీటి మోహన్ రంగ విగ్రహానికి పేడ పూసిన వ్యక్తులను పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. కలిదిండి మండలం గొల్లగూడెం గ్రామానికి చెందిన కట్టా ఈశ్వర్ కుమార్,అతని స్నేహితుడు గుండ్రాల హనుమ అయ్యప్పలను కలిదిండి మార్కెట్ యార్డ్ సమీపంలో అనుమానాస్పదంగా సంచరిస్తున్న వీరిని ఇద్దరిని పోలీసులు గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. ఈ ఇద్దరిపై కేసు నమోదు చేసి ముద్దాయిలను కైకలూరు సర్కిల్ కార్యాలయంలో మీడియా ముందు ప్రవేశపెట్టి కోర్టుకు హాజరు పరుస్తామని సిఐ రవికుమార్ అన్నారు.















## ప్రకృతి విపత్తుల నుంచి రక్షించుకొనేందుకు మాక్ డ్రిల్



**యలమంచిలి,మేజర్‌న్యూస్:** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు యలమంచిలి తహసిల్దార్ గాంధీ పవన్ కుమార్ మండలంలోని దొడ్డిపట్ల జిల్లా పరిషత్ హైస్కూల్లో ఎన్డీఆర్ఫ్ బృందంచే మంగళవారం మాక్ డ్రిల్ నిర్వహించారు. ప్రకృతి విపత్తుకర సమయాల్లో ప్రజలు తమను తాము ఏ విధంగా రక్షించుకోవాలో విన్యాసాలు చేసి చూపించి అవగాహన కల్పించారుఈ కార్యక్రమాన్ని టిడిపి మండల అధ్యక్షులు మామిడి శెట్టి పెద్దిరాజు,మాజీ జడ్పిటిసి సభ్యులు బోనం నాని, నార్ని మేరక సొసైటీ ప్రెసిడెంట్ చేగొండి రవిశంకర్, గ్రామ ప్రజలు విద్యార్థులు తదితరులు తిలకించారు.





